# ముస్లిము వివాహముల విచ్ఛేదన చట్టము, 1939

(1939లోని 8వ చట్టము)

ముస్లిము శాసనము క్రింద వివాహము జరిగిన స్త్రీలు తమ వివాహ విచ్ఛేదనకై చేయు దావాలకు సంబంధించిన ముస్లిము శాసననిబంధనలను ఏకీకరించి స్పష్ట పరచుటకును, వివాహితురాలైన ముస్లిము స్త్రీ ఇస్లాము మతమును పరిత్యజించినచో అట్టి పరిత్యాగము వలన ఆమె యొక్క వివాహ బంధముపై కలుగు ప్రభావమును గూర్చి సందేహములను తొలగించుటకును చేయబడిన చట్టము.

(17వ మార్చి 1939)

ముస్లిము శాసనము క్రింద వివాహము జరిగిన స్త్రీలు తమ వివాహ విచ్ఛేదనకై చేయు దావాలకు సంబంధించిన ముస్లిము శాసననిబంధనలను ఏకీకరించి స్పష్టపరచుటయు, వివాహితురాలైన ముస్లిము స్త్రీ ఇస్లాము మతమును పరిత్యజించినచో అట్టి పరిత్యాగము వలన ఆమె యొక్క వివాహ బంధముపై కలుగు ప్రభావమును గూర్చిన సందేహములను తొలగించుటయు ఉపయుక్తమైనందున ఇందుమూలముగా ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది :—

**సంక్షిప్తనామము విస్తరణ**

1. (1) ఈ చట్టమును ముస్లిము వివాహముల విచ్ఛేదన చట్టము, 1939 అని పేర్కొన వచ్చును.

(2) ఇది జమ్మూ—కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

**వివాహ విచ్ఛేదన డిక్రీకి ఆధారములు.**

2. ముస్లిము శాసనము క్రింద వివాహితురాలైన స్త్రీ, ఈ క్రింది వాటిలో ఏదేని లేక ఏవేని ఆధారములపై తన వివాహ విచ్ఛేదనమునకు డిక్రీని పొందు హక్కు కలిగి యుండును :—

(i) నాలుగు సంవత్సరముల నుండి భర్త జాడ తెలియరాకుండుట;

(ii) రెండు సంవత్సరముల నుండి భర్త ఆమె పోషణను ఉపేక్షించుట లేక ఆమెను పోషించకుండుట;

(iii) భర్త ఏడు సంవత్సరములు లేక అంతకుమించిన కాలావధిగల కారావాస దండనోత్తరువుకు గురియగుట :

(iv) మూడు సంవత్సరములనుండి యుక్తమైన కారణము లేకుండ భర్త తన వైవాహిక బాధ్యతలను నిర్వహించకుండుట :

(v) వివాహ కాలమందు భర్త నపుంసకుడుగా ఉండి తరువాతను అట్లే యుండుట ;

(vi) భర్త రెండు సంవత్సరముల నుండి ఉన్మత్తుడుగా ఉండుట లేక కుష్ఠ వ్యాధిగ్రస్తుడగుట లేక ఉగ్రమైన సుఖవ్యాధి పీడితుడగుట;

(vii) ఆమెకు పదునైదు సంవత్సరములు నిండక పూర్వము, తండ్రిచేతగాని ఇతర సంరక్షకుని చేత గాని ఆమెకు వివాహము జరుపబడి ఆమె తనకు పదునెనిమిది సంవత్సరములు నిండక పూర్వము ఆమె అట్టి వివాహమును తిరస్కరించుట ;

అయితే ఆ వివాహనంతరము నిషేకము కాకుండవలెను.

(viii) ఆమెయెడల భర్త క్రూరముగా ప్రవర్తించుచుండుట, అనగా—

(ఏ) ఆమెపై దౌర్జన్యము చేయుట లేక క్రూర ప్రవర్తనచే, అట్టి ప్రవర్తన శారీరక హింస కాక పోయినను, ఆమె జీవితమును దుఃఖమయ మొనర్చుట, లేక

(బి) అపఖ్యాతి గల స్త్రీలతో సాంగత్యము చేయుట లేక అప్రతిష్ఠాకరమైన జీవితమును గడుపుచుండుట; లేక

(సి) ఆమెను అవినీతికర జీవితము గడుపుమని బలవంతము చేయ ప్రయత్నించుట, లేక

(డి) ఆమె ఆస్తిని వ్యయనము చేయుట లేక ఆస్తిపై ఆమెకు గల శాసనిక హక్కులను వినియోగించ కుండ నివారించుట ; లేక

(ఈ) ఆమె తన మత సంబంధమైన విషయ లేక ఆచారమును పాటించకుండ అవరోధించుట ;

(ఎఫ్) అతనికి పలువురు భార్యలున్నచో ఖురాను సూక్తుల ప్రకారము సమాన న్యాయముతో ఆమెను చూడకుండుట ;

(ix) వివాహ విచ్ఛేదమునకు పరియైనదని ముస్లిము శాసనము గుర్తించిన ఏదేని ఇతర ఆధారము.

అయితే—

(ఏ) ఆధారము (iii) పై, అందలి దండనోత్తరవు అంతిమమైనది అగు వరకు ఎట్టి డిక్రీని ఈయరాదు;

(బి) ఆధారము (iv) పై ఈయబడిన డిక్రీ, దాని తేదీ నుండి ఆరు మాసముల కాలావధి వరకు అమలులోనికి రాకూడదు, మరియు ఆ కాలావధిలో భర్త స్వయముగా గాని ప్రాధికారము పొందిన ఏజెంటు ద్వారాగాని హాజరై తన దాంపత్య కర్తవ్యములను నెరవేర్చుటకు తాను సిద్ధముగా ఉన్నట్లు న్యాయస్థానమునకు రూఢి పరచినచో ఆ డిక్రీని న్యాయస్థానము రద్దు చేయవలెను, మరియు

(సీ) ఆధారము (v) పై డిక్రీ నిచ్చుటకుపూర్వము, భర్త యొక్క దరఖాస్తు పై న్యాయస్థానము అతనికి ఒక ఉత్తరువును, అతడు నపుంసకత్వము నుండ విముక్తుడైనట్లు ఆ ఉత్తరువు తేదీ నుండి ఒక సంవత్సర కాలావధి లోపల న్యాయస్థానమునకు రూఢి పరచుమని కోరుచు, ఈయవలెను, మరియు ఆ కాలావధిలో భర్త న్యాయస్థానమునకు అట్లు రూఢిపరచినచొ, సదరు ఆధారముపై ఎట్టి డిక్రీని ఈయరాదు.

3. 2 వ పరిచ్ఛేదములోని ఖండము (i) వర్తించు దావాలో—

(ఏ) దావాపత్రమును దాఖలు చేయు తేదీన భర్త గతించి యుండినచో ముస్లిము శాసనము క్రింద భర్త జాడ తెలియనప్పుడు
అతనికి ఎవరు వారసులగుదురో వారి పేర్లు, చిరునామాలు దావాపత్రములో తెలుపవలెను ; భర్త యొక్క వారసులకు నోటీసునుఅందజేయుట.

(బి) అట్టి వ్యక్తులకు దావా నోటీసు అందజేయవలెను, మరియు

(సీ) అట్టి వ్యక్తులకు ఆ దావాలో విన్నపము జేసికొను హక్కు ఉండవలెను :

అయితే, భర్త యొక్క పిన తండ్రి, పెద తండ్రి మరియు భర్త యొక్క సహోదరుడు ఎవరేని ఉన్నచో అతడుగాని వారుగాని వారసులు కాక పోయినను, అతనిని లేక వారినిపక్షకారులుగా తప్పక చేర్పవలెను.

4. వివాహితురాలైన ముస్లిము స్త్రీ ఇస్లామును పరిత్యజించినను, ఇస్లామేతర మతము నవలంబించినను మతాంతరణ ప్రభావము.
అంతమాత్రముననే ఆమె వివాహము విచ్ఛేదము కాదు :

అయితే, అట్లు అట్టి పరిత్యాగమునకు లేక అన్యమతావలంబనమునకు అనంతరము 2వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన ఏవేని ఆధారములపై ఆ స్త్రీ తన వివాహ విచ్ఛేదమునకై డిక్రీని పొందు హక్కు కలిగి ఉండును.

ఇంతేకాక ఈ పరిచ్ఛేద నిబంధనలు ఏదేని మతమును పరిత్యజించి ఇస్లాము మతమును అవలంబించి తన పూర్వపు మతమును తిరిగి అవలంబించు స్త్రీకి వర్తించరాదు.

5. వివాహితురాలైన స్త్రీ యొక్క వివాహము విచ్ఛేదమైనపుడు ముస్లిముశాసనము క్రింద డవరునకు డవరునకు గల హక్కులకు
గాని అందు ఏదేని భాగమునకుగాని ఆమెకుగల ఏదేని ఈ హక్కుకు చట్టములోని దేదియు భంగము కలిగించదు. భంగము కలుగకుండుట.

6. [1937 లోని 26వ చట్టము యొక్క 5వ పరిచ్ఛేదమును రద్దు చేయుట.] రద్దు మరియు సవరణ చట్టము, 1942 (1942 లోని 5 వ చట్టము) యొక్క 2 వ పరిచ్ఛేదము, అనుసూచి 1 ద్వార రద్దుచేయబడినది.

రుద్ర వేంకట సూర్య పేరి శాస్త్రి,
కార్యదర్శి,భారతప్రభుత్వము.

భారత ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ డైరెక్టరు గారిచే ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము,
హైదరాబాద్ నందు ముద్రించి ప్రచురించబడినది.

(ix) వివాహ విచ్ఛేదమునకు సరియైనదని ముస్లిము శాసనము గుర్తించిన ఏదేని ఇతర ఆధారము. అయితే,

(ఏ) ఆధారము (iii) పై అందలి దండనోత్తరవు అంతిమమైనది అగువరకు ఎట్టి డిక్రీని ఈయరాదు;

(బి) ఆధారము (iv) పై ఈయబడిన డిక్రీ, దాని తేదీ నుండి ఆరు మాసముల కాలావధివరకు అమలులోనికి రాకూడదు, మరియు ఆ కాలావధిలో భర్త స్వయముగా గాని ప్రాధికారము పొందిన ఏజెంటు ద్వారాగాని హాజరై తన దాంపత్య కర్తవ్యములను నెరవేర్చుటకు తాను సిద్ధముగా ఉన్నట్లు న్యాయస్థానమునకు రూఢి పరచినచో ఆ డిక్రీని న్యాయస్థానము రద్దు చేయవలెను; మరియు

(సి) ఆధారము (v)పై డిక్రీ నిచ్చుటకు పూర్వము, భర్తయొక్క దరఖాస్తుపై న్యాయస్థానము అతనికి ఒక ఉత్తరువును, అతడు నపుంసకత్వము నుండి విముక్తుడైనట్లు ఆ ఉత్తరువు తేదీ నుండి ఒక సంవత్సరకాలావధి లోపల న్యాయస్థానమునకు రూఢి పరచుమని కోరుచు, ఈయవలెను, మరియు ఆ కాలావధిలో భర్త న్యాయస్థానమునకు అట్లు రూఢి పరచినచో, సదరు ఆధారముపై ఎట్టి డిక్రీని ఈయరాదు.

3. 2వ పరిచ్ఛేదములోని ఖండము (i) వర్తించు దావాలో— భర్తజాడ తెలియనప్పుడు భర్తయొక్క వారసులకు నోటీసును అందజేయుట.

(ఏ) దావాపత్రమును దాఖలుచేయు తేదీన భర్త గతించియుండినచో ముస్లిము శాసనము క్రింద అతనికి ఎవరు వారసులగుదురో వారి పేర్లు, చిరునామాలు దావాపత్రములో తెలుపవలెను,

(బి) అట్టి వ్యక్తులకు దావా నోటీసు అందజేయవలెను, మరియు

(సి) అట్టి వ్యక్తులకు ఆ దావాలో విన్నపము జేసికొను హక్కు ఉండవలెను:

అయితే, భర్తయొక్క పినతండ్రి, పెదతండ్రి మరియు భర్తయొక్క సహోదరుడు ఎవరేని ఉన్నచో అతడుగాని, వారుగాని వారసులు కాకపోయినను, అతనిని లేక వారిని పక్షకారులుగా తప్పక చేర్చవలెను.

4. వివాహితురాలైన ముస్లిము స్త్రీ ఇస్లామును పరిత్యజించినను, ఇస్లామేతర మతము నవలంభించినను అంత మాత్రముననే ఆమె వివాహము విచ్ఛేదము కాదు: మతాంతరణ ప్రభావము.

అయితే , అట్లు అట్టి పరిత్యాగమునకు లేక అన్యమతావలంబనమునకు అనంతరము 2వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన ఏవేని ఆధారములపై ఆ స్త్రీ తన వివాహ విచ్ఛేదమునకై డిక్రీని పొందు హక్కు కలిగిఉండును:

ఇంతేకాక ఈ పరిచ్ఛేద నిబంధనలు ఏదేని మతమును పరిత్యజించి ఇస్లాము మతమును అవలంభించి తన పూర్వపు మతమును తిరిగి అవలంభించు స్త్రీకి వర్తించరాదు.

5. వివాహితురాలైన స్త్రీ యొక్క వివాహము విచ్ఛేదమైనపుడు ముస్లిము శాసనము క్రింద డవరునకు గాని అందు ఏదేని భాగమునకుగాని ఆమెకుగల ఏదేని ఈ హక్కుకు చట్టములోని దేదియు భంగము కలిగించదు. డవరునకుగల హక్కులకు భంగము కలుగకుండుట.

6. ( 1937 లోని 26వ చట్టము యొక్క 5వ పరిచ్ఛేదమును రద్దుచేయుట ) రద్దు మరియు సవరణ చట్టము, 1942 ( 1942లోని 5వ చట్టము ) యొక్క 2వ పరిచ్ఛేదము, అనుసూచి 1 ద్వారా రద్దు చేయబడినది.

**కె. ఎల్. మోహన్ పూరియ,**

అదనపు కార్యదర్శి, భారత ప్రభుత్వము.

# తప్పొప్పుల పట్టిక

## కార్యకారి న్యాయాధీశుల చట్టము, 1867

| క్రమ సంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | దీర్ఘనామము తరువాత తేదీ | | ( 1వ మార్చి 1867 ) | ( 1 మార్చి 1867 ) |
| 2. | ప్రస్తావన యొక్క మార్జిను శీర్షిక | | — | ప్రస్తావన |

## హిందూ దత్తతల మరియు భరణ పోషణముల చట్టము, 1956

| క్రమసంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | 2 ( 1 ) విశదీకరణము (బీ) | 3 | అనౌరస్తుడైన | అనౌరసుఁడైన |
| 2. | ,, (బీబీ) | 3 | అనౌరస్తుడైన | అనౌరసుడైన |
| 3. | 6 (i) | 1 | దతస్వీకారహక్కు | దత్తస్వీకారహక్కు |
| 4. | 19 (1) (ఏ) | 1 | లేక తండ్రి | లేక ఆమె తండ్రి |
| 5. | 24 | 2 | ఆమెకు అధ్యాయము క్రింద | ఆమెకు ఈ అధ్యాయము క్రింద |

## వివిధములైన వైయక్తిక శాసనముల (విస్తరణ) చట్టము, 1959

| క్రమసంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | శీర్షిక క్రింద తేదీ | | ( 4వ డిసెంబరు, 1959 | ( 4 డిసెంబరు, 1959 ) |
| 2. | 3 | 1 | నిర్దిష్టమెన | నిర్దిష్టమైన |
| 3. | అనుసూచి–II | చివరి నుండి 5వ పంక్తి | హిందువుల ఆసి | హిందూ ఆస్తి |

## హిందూ మైనారిటీ మరియు సంరక్షకత్వ చట్టము, 1956

| క్రమసంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | శీర్షిక క్రింద తేదీ | | ( 25వ ఆగస్టు, 1956 ) | ( 25 ఆగస్టు, 1956 ) |
| 2. | 3 (2) తరువాత | | ఉపపరిచ్ఛేదము (2-ఏ) ముద్రింపబడలేదు | (2-ఏ) ఉపపరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టములోనిదేదియు సంఘ రాజ్యక్షేత్రమైన పుదుచ్చేరిలోని రెనోసాంకు వర్తించదు. |
| 3. | 5 (ఏ) | 2 | అర్ధాన్వయము | అరా న్వయము |

# తప్పొప్పుల పట్టిక

## పబ్లికు సేవకుల (పరిశీలన) చట్టము, 1850

| క్రమసంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | దీర్ఘనామము తరువాత తేదీ | | (1వ నవంబరు 1850 ) | ( 1 నవంబరు, 1850 ) |
| 2. | 13 | 1 | ప్రాసికూషను | ప్రాసిక్యూషను |
| 3. | 14 మార్జిను శీర్షిక | 1 | ప్రాసికూషను | ప్రాసిక్యూషన. |
| 4. | 14 | 1 | ప్రాసికూషను | ప్రాసిక్యూషను |
| 5. | 15 | 4 | ప్రాసిక్యూటరకు | ప్రాసిక్యూటరుకు |
| 6. | 16 | 2 | లోనై యుందురః | లోనై యుందురు. |

## హిందూ ఉత్తరాధికార చట్టము, 1956

| క్రమసంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | శీర్షిక క్రింద తేదీ | | ( 17వ జూన్, 1956 ) | ( 17 జూన్, 1956 ) |
| 2. | 2 (1) విశదీకరణము (సీ) | 1 | పునర్మతాంతరము | పునర్మతాంతరణము |
| 3. | 3 (1) (ఏ) | | దత్తతా | దత్తత |
| 4. | 3 (1) (హెచ్) | 1 | మరుమక్కదాయ | మరుమక్కత్తాయమ్ |
| 5. | 3 (1) (హెచ్) (ఐ) | 3 | మదరాసు మరుమక్కదాయమ్ చట్టము 1932 | మదరాసు మరుమక్కత్తాయమ్ చట్టము 1932. |
| 6. | 5 (iii) | 1 | 1949 జూన్ 9వ తేదీ గం | 1949 జూన్ 29వ తేదీగల |
| 7. | 6 | 2 | ఆఆస్తి యందు ఉత్తర జీవన విధి | ఆ ఆస్తియందలి హితము ఉత్తర జీవన విధి |
| 8. | 7 (1) | 5 | మరుమక్కదాయము | మరుమక్కత్తాయము |
| 9. | 7 (1) విశదీకరణము | 2 | మరుమక్కదాయ శాసనము, | మరుమక్కత్తాయ శాసనము |
| 10. | 7 (3) విశదీకరణము | 2 | ననునరించి | ననుసరించి |
| 11. | 8 | 1 | హిందూ రుషునిస్తి | హిందూ పురుషుని ఆస్తి |
| 12. | 8 (బి) | 2 | సబంధీకులైన | సంబంధీకులైన |
| 13. | 8 (డి) | 1 | లేనియెడ | లేని యెడల |
| 14. | 13 (1) | 2 | సందర్భానసారముగ | సందర్భానుసారముగ |
| 15. | 17 మార్జిను శీర్షిక | 1 | మరుమక్కదాయము | మరుమక్కత్తాయము |
| 16. | 17 | 1 | మరుమక్కదాయ శాసనము | మరుమక్కత్తాయ శాసనము |
| 17. | 20 | 4 | నిహితమైనట్లు | విహితమైనట్లు |
| | | 1 | నవారసత్వముకు | వారసత్వమునకు |
| 18. | 27 మార్జిను శీర్షిక | | | |

# తప్పొప్పుల పట్టిక

## సరుకుల విక్రయ చట్టము, 1930

| క్రమ సంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | 6 (3) | 1 | విక్రయ కాంట్రాక్టులు | విక్రయ కాంట్రాక్టు |
| 2. | 8 మార్జిను శీర్షిక | 1 | విక్రయించుటకు పూర్వం | విక్రయించుటకు పూర్వము |
| 3. | 11 | 2 | ముఖ్యాంశమైనటు | ముఖ్యాంశమైనట్లు. |
| 4. | 27 | 11 | అతనికి విక్రయ ప్రాధికారము | విక్రయ ప్రాధికారము |
| 5. | 28 | 3 | సమయము నోటీసు | సమయమున నోటీసు |
| 6. | 36 మార్జిను శీర్షిక | 1 | అందజేయుట | అందజేయుటను |
| 7. | 37 (3) | 3 | మొత్తము వరుకులను | మొత్తము సరుకులను |
| 8. | 41 (2) | 2 | కాంట్రాకు | కాంట్రాక్టు |
| 9. | 45 (1) (ఏ) | 1 | మూల్యమును పూర్తి | మూల్యమును పూర్తిగా |
| 10. | 46 (2) | 4 | సదృశ్యమైనదిగాను | సదృశమైనదిగాను |
| 11. | 51 (1) | 3 | రవాణాలోనున్నటు | రవాణాలోనున్నట్లు |
| 12. | 55 (1) | 2 | కాంట్రాకు | కాంట్రాక్టు |
| 13. | 61 (2) | 1 | తద్విరుదమైన | తద్విరుద్ధమైన |

## హిందూ ఆస్తి వ్యయన చట్టము, 1916

| క్రమ సంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | శీర్షిక తరువాత తేదీ | | ( 28వ సెప్టెంబరు, 1916 ) | ( 28 సెప్టెంబరు, 1916 ) |
| 2. | 2 | 2 | బదలాయింపు ద్వారా | అంతరణ ద్వారా |
| 3. | 3 (ఏ) | 1 | బదలాయింపు ద్వారా | అంతరణ ద్వారా |
| 4. | ,, | 1 | ఆస్తి బదలాయింపు | ఆస్తి అంతరణ |

## ముస్లిము వివాహముల విచ్ఛేదన చట్టము, 1939

| క్రమ సంఖ్య. | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | ప్రస్తావనకు ముందు తేదీ | | ( 17వ మార్చి 1939 ) | ( 17 మార్చి, 1939 ) |
| 2. | 2 (viii) (ఏ) | 1 | ఆమెపై దౌర్జన్యము | ఆమెపై అలవాటుగా దౌర్జన్యము |

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ సంచాలకుల ద్వారా ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము, హైదరాబాదులో ముద్రించబడినది.
1991